




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 8, జూన్, 2025




- సైబర్ క్రైమ్ పోలీసుల "నిఘానేత్రం"
- లబోదిబోమంటున్న బాధితులు
- లెక్కలేని తనానికి "లెక్క" చెప్పాల్సిందే

# అకౌంట్ మైండ్ "బ్లాక్"

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- ఆటలు ఆడుకోవడం...ఆటలు ఆడే సమయంలో పోటీతత్వం నెలకొనడం సహజం. ఒకరు గెలవాలంటే...మరొకరు ఓడాల్సిందేననేది జీవిత సత్యం. ఆటలను ఆడడం చివరి వరకు పోరాటపటిమను ప్రదర్శించినా... గెలవడం లేదా ఓడిపోవడం ఒక ఎత్తు. అదే ఆటను వీక్షించడం తాము అభిమానించే జట్లు గెలిస్తే ఆనందించడం మరో ఎత్తు. ఇది కొన్ని దశాబ్దాల క్రితం నాటి మాట. మారుతున్న కాలానుగుణంగా కొందరు క్రీడా ప్రేమికుల అలవాట్లు కూడా మారుతున్నాయి. అలవాట్లు అనడం కంటే ఒక రకమైన వ్యసనాలకు లోనవుతూ ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారనడం సమంజసమేమో. ఇక అసలు విషయానికి వస్తే.


వివరాలు 2 లో..



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

ఇల్లందు టౌన్,ఇల్లందు రూరల్,
పాల్వంచ రూరల్, ఆళ్ళపల్లి,
దుమ్ముగూడెం, భద్రాచలం క్రైమ్,
అశ్వారావుపేట రూరల్,
పినపాక,మణుగూరు టౌన్,
కొత్తగూడెం టౌన్, చంద్రుగుండ

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ,
సెల్ : 9704743255





## శ్రద్ధాంజలి

ది.27 - 05 - 2025 మంగళవారం రోజున మా నాన్న గారైన

శ్రీ॥ బానోత్ మదన్ లాల్ గారు
Ex- MLA WYRA

స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము ,

దశదినకర్మ : ది. 08 - 06 - 2025 ఆదివారం ఉదయం గం॥ 10-00 లకు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మం॥ ఈర్లపుడి గ్రా॥ లో మా స్వగృహంనందు జరుగును కావున తెలియపరచనైనది .

కీ॥శే॥ బానోత్ మదన్ లాల్ గారు

భార్య :
బానోత్ మంజుల
కుమార్తె - అల్లుడు :
మానీషా లక్ష్మి - అశోక్ నాయక్

ఇట్లు
కుమారుడు - కోడలు
బానోత్ మృగేందర్ లాల్, IAS
శ్వేత సుమన్, IAS
మరియు కుటుంబ సభ్యులు

కార్డు అందని వారు ఇదే కార్డు గా భావించగలరు.

# అకౌంట్ మైండ్ "బ్లాక్"

మొదటి పేజీ తరువాయి

భారత్లో క్రికెట్కి ఉండే క్రేజీ అంతా ఇంతా కాదు. మరీ ముఖ్యంగా ఏప్రిల్ మాసంలో మొదలైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కి దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మంచి ఫ్యాన్ బేస్ ఉంది. 2007వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ ఐపీఎల్ ఫీవర్ ఇప్పటికీ 18 సీజన్లను పూర్తి చేసుకుంది. ఐపీఎల్ అంటే దనాధన్ జరిగిపోయే టీ–20 క్రికెట్ మ్యాచ్ అని కొందరు అనుకుంటే. మరికొందరు బెట్టింగ్ బెట్టింగ్ రాయుళ్లు ఏప్రిల్ మాసం ఎప్పుడు వస్తుందా...? ఐపిఎల్ ఎప్పుడు ప్రారంభమవుతుందా...? అంటూ వేయికళ్లతో ఎదురుచూస్తూ బెట్టింగ్ల కోసం డబ్బులు జమ చేస్తూ ఉంటారు. దీనికి తోడు బెట్టింగ్ పెట్టేందుకు కూడా కొత్త కొత్త యాప్లను వెతుక్కుంటున్నారు. క్రికెట్ బెట్టింగ్ లు, పేకాట జూదాలు ఆన్లైన్లో ఆడ వద్దంటూ ఒకవైపు ప్రభుత్వాలు మరోవైపు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఎందుకో కొందరికి చెవికి ఎక్కడం లేదు. జూదాలకు అలవాటు పడిన కొందరు యువకులు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు సైతం మన కళ్ళముందే కనబడుతున్నాయి. అయినప్పటికీ కొందరు ప్రబుద్ధుల మనసులు మాత్రం ఎందుకో తెలియదు కానీ జూదం వెంటే పరిగెడుతున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో తమ ఖాతాలు బ్లాక్ అయ్యాయి అంటూ కొందరు ఖాతాదారులు బ్యాంకుల వెంట క్యూ కడుతున్నారు. అదేంటని తీరా ఆరా తీస్తే బెట్టింగ్ యాప్ లలో పెద్ద మొత్తంలో నగదును జమ చేస్తూ పోతున్నారు. క్రికెట్ మ్యాచ్లు జరిగే సందర్భంలో కొంతమంది, ఆన్లైన్ రమ్మీ ఆడుతూ మరికొంతమంది వేల నుంచి లక్షల రూపాయలు విచ్చలవిడిగా జమ చేస్తూపోతున్నారు. సదరు వ్యక్తుల ఆన్లైన్లో రమ్మీ ఆడి గెలిచినా లేదా తాము బెట్టింగ్ పెట్టిన టీం గెలిచినా సదరు బెట్టింగ్ రాయుళ్లకి చుక్కలు కనబడుతున్నాయి.ఆయా యాప్ యాజమాన్యాలు బ్యాంకు అకౌంట్ కి పంపించే డబ్బును సదరు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగులు ఉన్న ఫలంగా నిలుపుదల చేస్తున్నారు.అనుమతి లేని యాప్ల ద్వారా క్రికెట్ బెట్టింగ్లు, ఆన్లైన్ రమ్మీ వంటి ఆటలు ఆడి ఎంతో మంది యువత లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. అంతేకాకుండా ఒకవేళ తాము గెలుచుకున్న డబ్బులను తిరిగి పొందేందుకు కూడా అవకాశం లేని పరిస్థితులు ప్రస్తుతం జిల్లాలో నెలకొంటున్నాయి.తాము పోగొట్టుకున్న డబ్బులు ఎంతో కొంత తిరిగి వస్తుందని ఆశపడ్డ సదరు వ్యక్తులకు అకౌంటు బ్లాక్తో మైండ్ బ్లాక్ అయిపోతుంది. అనుమతుదిలేని యాప్ల ద్వారా ఆయా ఖాతాదారులకు ఒక్కసారిగా వచ్చి పడుతున్న డబ్బును సైబర్ క్రైమ్ పోలీసులు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు. అలా ఒక్కసారిగా వచ్చి పడిన నగదుకు సంబంధించి లెక్కలు చెప్తే కానీ ఆ డబ్బులు తిరిగి పొందే అవకాశం లేదని బ్యాంకు అధికారుల ద్వారా ఆయా ఖాతాదారులకు సమాచారం చేరవేస్తున్నారు. అకౌంట్ బ్లాక్ అయిన బెట్టింగ్ బాబులు లబోదిబోమంటూ ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఒకవేళ ఆ డబ్బులు తిరిగి పొందాలంటే బ్యాంకు అధికారులు ఇచ్చే ఫార్మేట్ ను నింపి, వాటితో పాటు పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ జతచేసి దగ్గరలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో గాని, జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్పీ కార్యాలయం నుంచి అనుమతి పత్రం తీసుకురావాలని చెప్తున్నారు. దీంతో వేల నుంచి లక్షల రూపాయల వరకు అనుమతి లేని యాప్ ల ద్వారా డబ్బులను డిపాజిట్ చేసిన అనేకమంది తిరిగి తమ డబ్బులు పొందే క్రమంలో సైబర్ క్రైమ్ పోలీసుల నిఘా నేత్రానికి చిక్కుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులలో ఖాతాదారుల జరుగుతున్న విచ్చలవిడి లావాదేవీలపై కచ్చితమైన నిఘా కొనసాగుతోంది. ఏ చిన్న అనుమానం వచ్చినా వెనువెంటనే సైబర్ క్రైమ్ పోలీసులు సంబంధిత బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చి లావాదేవీలను స్తంభింప చేస్తున్నారు. అంతేకాకుండా మరి కొంతమంది విషయంలో ఇంకా కొంచెం లోతుగా వెళుతున్నట్లు కూడా తెలుస్తోంది.ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసుల నిఘా నేత్రానికి చిక్కిన వ్యక్తులు తమ తమ వ్యక్తిగత ఖాతాలనుంచి కొన్ని అకౌంట్లకు తరచుగా నగదు బదిలీలు చేయడం చేస్తున్నారని, ఆయా నగదు బదిలీలు జరిగిన అకౌంట్లో పై కూడా ఇప్పటికే నిఘా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. వేలు, లక్షల రూపాయలు అనధికారిక యాప్లలో డిపాజిట్లు చేసినప్పుడు లేని ఇబ్బందులు ఆయా యాప్ యజమానులు గెలిచిన అనంతరం తిరిగి చెల్లించే డబ్బుల విషయంలోనే ఇలా తిరకాసి పెట్టడం ఏంటని పేరు చెప్పేందుకు ఇష్టపడని అకౌంటు బ్లాక్ అయిన ఒక బాధితుడు ప్రశ్నించడం కూడా కొంత అనుమానాలకు తావిస్తోంది. అనధికారిక లెక్కల ప్రకారం కేవలం ఈ సంవత్సరం జరిగిన ఐపీఎల్ సీజన్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.60 కోట్ల నుంచి రూ100 కోట్ల బెట్టింగ్ దందా నడిచినట్లు తెలియవచ్చింది.

# మహిళ ఎస్సై పై దాడిని ఖండించిన న్యాయవాది ఉషారాణి



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** కల్లూరు పట్టణంలో జరిగిన సంఘటన చాలా విచారకరమని నిర్భయ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి పేర్కొన్నారు. శనివారం రాత్రి హెూటల్ వద్ద జరిగిన గొడవను శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, సద్దు మనుచుట కొరకై వెళ్లిన మహిళ ఎస్సై హరిత పై విచక్షణ కోల్పోయి దాడి జరిగిన సంఘటన సభ్య సమాజంలో చాలా సిగ్గుపడాల్సిన విషయమన్నారు. మహిళా ఎస్సై పైనే ఆ విధంగా దాడి జరిపిన వ్యక్తులను విచారించి, కఠినంగా శిక్షించాలని, వారిపై తగిన సెక్షన్స్ని పెట్టి ఎఫ్ఐఆర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంఘటనను నిర్భయ ఆర్గనైజేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల కమిటీ అధ్యక్షురాలు కే ,మునిల, ఎం శిరీష, సరిత, విజయలక్ష్మి రాజేశ్వరి, రమ్య, అనూష,కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు.



# వైభవోపేతంగా బాలాజీ కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పర్చిన, అష్టోత్తరం, గోత్రనామార్చిన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం స్వామివారి కళ్యాణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా సుదర్శన హెూమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ముందుగా వారు ఆలయ సిబ్బంది 8008184555, 8106459478,ని సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# బిజెపి మండల కమిటీ ఏకగ్రీవం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)–** భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండల అధ్యక్షులు జబ్బురు రమేష్ అన్నారు శనివారం రాజాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించి మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా యన్నం శ్రీను, బాల్దా సత్యనారాయణ, ఒగ్గు నాగేశ్వరావు, మామిళ్ళపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులుగా నాగళ్ళ నరసింహారావు, రాచకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా మొగలి రామకృష్ణ, పాయం సుధారాణి, కాకాని రాణి, బత్తుల వెంకట్రావు, ట్రేసర్గా సడియం శివకృష్ణను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం మోడీ నాయకత్వంలో 11 సంవత్సరాలుగా సుపరిపాలన అందిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పలలు అందించడమే బిజెపి ముఖ్య ఉద్దేశం,



బిజెపి పార్టీని ప్రతి గ్రామంలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు జటంగి కృష్ణ,, నాయకులు బాల వెంకటరెడ్డి, పులిచర్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడులలోనే విద్యార్థుల భవిష్యత్తు

## ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు

## గిరిజన గ్రామంలో బడిబాట






**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** సర్కారు బడులలోనే విద్యార్థుల భవిష్యత్తు పెంపొందిస్తుందని నాణ్యమైన విద్య బోధన ద్వారానే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని ప్రైవేటు బడులు వద్దని ప్రభుత్వ బడులే ముద్దు అని శనివారం బూర్గంపాడు మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు)ఆధ్వర్యంలో ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ వలస గొత్తికోయ ఆదివాసీ గ్రామం లో విద్యపై అవగాహన కల్పించే బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రూప్లా, హరిలాల్, సీతారాం గ్రామస్తులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అందుతున్న ఉచిత , నేస్తం నిలయం, వసతి, భోజనం, యూనిఫాంలు, బూట్లు, షూస్, నోట్ బుక్స్ఇతర సౌకర్యాల గురించి తెలియజేశారు.గ్రామస్థులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యపై ఆసక్తి చూపారు. వలస గ్రామాలలో విద్యలో భాగస్వామ్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమం మంచి ఆదరణ పొందిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా టేకులపల్లి మండలంలో బక్రీద్ పండుగ

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** టేకులపల్లి మండలంలో ముస్లింలు మత పెద్దల సమక్షంలో బక్రీద్ పండుగ ఘనంగా శనివారం నిర్వహించుకున్నారు. మసీదులలో భక్తిశ్రద్ధలతో చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని వివిధ మసీదులలో ప్రార్థన లు చేశారు.



# ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యం






**బిజెపి నేత మాలోత్ గాంధీ నాయక్**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యమని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలత్ గాంధీ నాయక్ అన్నారు. మోడీ పాలనలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నాయని, మోడీ పాలన అనేది ఎంతో పారదర్శకంగా సాగుతుందని పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని లాలు తండ గ్రామంలో మండల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం గొడుగు శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి మోడీ 11 నెలలో చేసిన అభివృద్ధి గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు వివరిస్తూ మోడీ అందించే పథకాల గురించి వివరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ దేశంలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఉగ్రవాద రహిత దేశంగా చేసేందుకు మోడీ చర్యలు తీసుకుంటున్నారని, ఉగ్రవాద స్థావరాలను ఎలా ధ్వంసం చేశారో ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూశాయని తెలిపారు. బిజెపి మహిళ పక్షపాతి పార్టీ అని కుల మతాల అతీతంగా పనిచేస్తుందని, బీసీ కమిషన్ చట్టబద్ధత కల్పించామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వానికి నక్కకు నాగలలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. ఇండియా ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తున్నారని తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెడ్డెం నవీన్ కుమార్, మాలోత్ లక్ష్మణ్, చంద్రగిరి రమాదేవి, గోవిందా చారి, ధనలక్ష్మి, పారిపత్తి వెంకన్న, మాలోత్ మహాలక్ష్మి, తేజావత్ అరుణ, పవన్ కళ్యాణ్, పూనం శివకృష్ణ, బాదావత్ వినోద్ కుమార్, కడలి రఘు, గౌరీ సంపత్, తండా సతీష్, పాసిని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల వ్యాప్తంగా గాలివాన బీభత్సం







**తీవ్ర గాలివానకు పడిపోయిన భారీ వృక్షాలు**

**ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం భారీగా నిలిచిపోయిన వాహనాలు**

**జూలూరుపాడు న్యూ కాలనీలో విరిగిన కరెంటు స్తంభాలు**

**సూరారం గ్రామంలో కూలిపోయిన కోళ్ల ఫారం షెడ్**

**వీరభద్రాపురంలో తీవ్ర గాలికి ఇంటి పైకప్పు ధ్వంసం**

**తడిసిన 5 క్వింటాల బియ్యం,విద్యుత్ ఉపకరణాలు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) :** మండలంలో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన గాలులతో భారీ వర్షం కురవడంతో పలు వృక్షాలు నేలకొరిగాయి. జూలూరుపాడు,సాయిరాం తండా గ్రామాల మధ్య భారీ వృక్షం ప్రధాన రహదారిపై పడడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. జూలూరుపాడు పోలీసులు,స్థానిక గ్రామస్తుల సహకారంతో రోడ్లపై చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో రాకపోకలు సజావుగా జరిగాయి. జూలూరుపాడు న్యూ కాలనీలో పెద్ద చెట్టు కొమ్మ కరెంటు తీగలపై పడడంతో మూడు కరెంటు స్తంభాలు విరిగిపోయాయి.దీంతో న్యూ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.విద్యుత్ శాఖ అధికారులు హుటాహుటిన కరెంటు పోల్స్ విరిగిన స్థలానికి చేరుకొని మరమ్మతులు చేపట్టారు. విరిగిపోయిన కరెంటు స్తంభాల ను తొలగించి కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించెందుకు పనులు ప్రారంభించారు. విద్యుత్ శాఖ ఏడి రవికుమార్,లైన్ మెన్ భాస్కరరావు తమ సిబ్బందితో మరమ్మత్తు పనులను చేపట్టారు. మండలంలోని సూరారం గ్రామ సమీపంలోని కోళ్ల ఫారం గాలివాన బీభత్సానికి కూలిపోయింది.దీంతో కోళ్ల ఫారం లోని కోడి పిల్లలు కొన్ని చనిపోయాయి.బలమైన ఈదురుగాలి వానకు మండలంలోని వీరభద్రపురం గ్రామంలో కల్తీ శ్రీను అనే వ్యక్తి రేకుల ఇంటి పైకప్పు ఎగిరిపోయింది.దీంతో ఇంట్లోని 5 క్వింటాళ్ల బియ్యం,విద్యుత్ ఉపకరణాలు తడిసి పాడైపోయ్యాయి. మండల వ్యాప్తంగా భారీ గాలివాన బీభత్సం అపార నష్టాన్ని కలిగించింది.






# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఈనెల 14న చలో హైదరాబాద్ మహా ధర్నాను జయప్రదం చేయండి**

**సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కాచనపల్లిలో న్యూడెమోక్రసీ నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. చత్తీస్గఢ్లో ఖనిజ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న హైదరాబాదులో అఖిలపక్షం నిర్వహించే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి పూనెం రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,పివైఎల్ జిల్లా నాయకులు అటికం శేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ మండల నాయకులు యనగంటి రమేష్,యనగంటి లాజర్, బొమ్మెర వీరన్న, అరుణోదయ జిల్లా ప్రధానకార్యదర్శి యనగంటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు నీళ్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**వాంకుడుత్ అమర్ సింగ్**




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిపోర్ట్ ను జిల్లా కన్వీనర్ వాంకుడుత్ అమర్ సింగ్ ప్రవేశపెట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ పూర్తిగా ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. భద్రాద్రి జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టును జిల్లా గిరిజనభూమి ద్వారా తరలిస్తూ గిరిజన రైతులకు సంబంధించిన భూములకు నీళ్లు ఇవ్వకపోవడం దురదృష్టకరం అని విమర్శించారు. తక్షణం ఈ నిర్ణయాన్ని మార్చుకొని గిరిజన రైతులకు నీళ్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాసంఘాలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కారం కొరకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియ చేశారు.

# మండల పాస్టర్ల ఎంపిక ఏకగ్రీవం




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** టేకులపల్లి మండలంలోని వివిధ చర్చిల పాస్టర్ల ఎంపిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపికైన.జి రాజు. రామ్ చందర్ ప్రెసిడెంట్ ,తవుడోజు ఫయాజ్ జనరల్ సెక్రెటరీలు శనివారం తెలిపారు. టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముందుగా పాత కమిటీని రద్దు పరచి,నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు .బోడు కొత్తూరు గ్రామంలో జరిగిన టేకులపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ పాస్టర్ పుష్ప రాజ్ చర్చి ఆవరణలో, నూతన కమిటీ టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ గా పాస్టర్ జి రాజు రామ్ చందర్. జనరల్ సెక్రెటరీగా పాస్టర్ తవుడోజు బోయాజ్, వైస్ ప్రెసిడెంట్ గా ,నరేష్. జాయింట్ సెక్రటరీగా, పాస్టర్ ఎం మార్కు,కోశాధికారిగా పాస్టర్ జి తిమోతి,కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ బి అబ్రహం,సిస్టర్ కె స్వతంత్ర ,గౌరవ సలహాదారులుగా పాస్టర్ ఎన్ దావీదులను ఎన్నుకోవడం జరిగిందన్నారు .మండలంలోని సంఘాలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని,ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు ఇచ్చి, మంజూరు చేయాలని, క్రైస్తవ సమావేశ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .క్రైస్తవ సమాధుల స్థలం మండలంలో కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ రాజ్ ,పాస్టర్ దయాకర్, పాస్టర్ వి మార్కు, పాస్టర్ పిల్లి అబ్రహం ,ఆంధ్రయ, సిల్వరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఇంట చిరులు కురిపించే పామాయిల్ తోట

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) :** ప్రతి రైతు ఇంట చిరులు కురిపించే పామాయిల్ తోట అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొనియాడారు. ప్రతిరోజు బిజీగా గడిపే రైతు బిడ్డ ఎమ్మెల్యే జారే తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ తోటను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తాను ఎమ్మెల్యే కాకముందు పామాయిల్ తోట తనకు చేదోడుగా ఉండేదన్నారు.




# ప్రాణాళికాబద్ధంగా అభివృద్ధివైపు అడుగులు

**మౌలిక వసతులు, ప్రజాసంక్షేమానికి పెద్దపీట.**

**విద్యా, వైద్య రంగానికి రూ223.42 కోట్ల నిధులు వెచ్చించాం,**

**రూ 47.87 కోట్ల ప్రతిపాదనలు పంపాము.**

**రహదారులు, త్రాగునీటు సౌకర్యంపై దృష్టి సారించాం.**

**కొత్తగూడెం కార్పొరేషన్, ఎర్త్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు ప్రధానమైన మైలురాళ్లను దాటాం.**

**800 మెగావాట్ల ధర్మల్ కేంద్రం, మైలారం రాగి గనులు, ఎయిర్పోర్ట్ ఏర్పాటయ్యేవరకు విశ్రమించను.**

**కార్పొరేషన్ ఏర్పాటుపై ఎలాంటి అపోహలొద్దు**

**సీతారామ ప్రాజెక్టు నీటితో జిల్లా పైర్లను తడిపేందుకు కృషి జరుగుతోంది.**

**పర్యాటక రంగం, క్రీడారంగంలో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

**ఏడాదిన్నర పాలనాభివృద్ధి అంశాలను ప్రజాలముందుంచిన ఎమ్మెల్యే.**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- ప్రాణాళికాబద్ధంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామని, మౌలిక వసతులు, ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏడాదిన్నర పాలనాభివృద్ధి అంశాలను ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులు బట్టి, పొంగిలేటి, తుమ్మల కు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ గిరజన చట్టాలకు ఎటువంటి ముప్పు ఉండబోదని పాల్వంచ ఐడెంటిటీ కాపాడే బాధ్యత తనదని తెలిపారు. విద్యారంగం- 223.42 కోట్ల నిధులు మంజూరైనవి, 47.87 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశామ న్నారు. ఆర్ అండ్ బి అభివృద్ధి పనులకు రూ 652 కోట్ల నిధులు మంజూరైనవని తెలిపారు. మున్సిపాలిటీలకు రూ 12o 10 కోట్లు పాల్వంచ మున్సిపాలిటీ కి, అదే విధంగా కొత్తగూడెం మున్సిపాలిటీ కి రూ 18 కోట్లు నిధులు మంజూరైనవని పనులు కొనసాగుతునవని తెలిపారు. పంచాయతీరాజ్: 65 కోట్ల నిధులు మంజూరైనవి, 25.5 కోట్ల నిధుల కోసం అనుమతులు వచ్చి ఉన్నాయ న్నారు. ఇరిగేషన్: రూ 59.5 కోట్ల నిధులు మంజూరైనవి, నియోజవర్గంలో ఇప్పటివరకు మొత్తం 24 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుంది, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందే విధంగా నిర్మాణం జరుగుతుంది కానీ తన ప్రతిపాదనలతో అదనంగా మరో 25 వేల 409 ఎకరాలకు సాగునీరు అంద నున్నదని తెలిపారు. మిషన్ భగీరథ: 11.8 కోట్ల నిధులు వెచ్చించాం, మరో ఆరు కోట్ల నిధులు పైప్ లైన్ నిర్మాణానికి అవసరం ఉన్నది ప్రతిపాదనలు పంపించా మన్నారు. వైద్యరంగం: రాష్ట్రంలోనే అత్యధికంగా డయాలసిస్ బెడ్లు కలిగిన నియోజకవర్గం ఉన్నది. కొత్తగూడెం పాల్వంచ, ప్రభుత్వ ఆసుపత్రిలో 15 డయాలసిస్ యూనిట్లు నడుస్తున్నవి. మరొక ఐదింటికి ప్రతిపాదనలు పంపి ఉన్నామమని తెలిపారు. పాల్వంచ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చటానికి ప్రతిపాదనలు పంపామ న్నారు. పాల్వంచ ఆస్పత్రిలో వివిధ విభాగాల పరికరాల కొనుగోలుకు రూ 80 లక్షలు వెచ్చించా మని, కొత్తగూడెం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పటల్ త్వరలోనే ఏర్పాటు చేస్తా మన్నారు. రెవెన్యూ: అతి త్వరలోనే కొత్తగూడెంలో ఆగిపోయిన 76జీవో అమలకు, పాల్వంచలోని 444,727,817,999 సర్వే నెంబర్లు సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుంద న్నారు. పాల్వంచ కొత్తగూడెంలో రెండు పట్టణాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపి నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్: 1300 చెక్కులు రూ 2 కోట్ల 61 లక్షల 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రజలకు అందించా మన్నారు. పాల్వంచలో కొత్తగూడెంలో వేరువేరుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపి నట్లు పేర్కొన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కి రూ 9.83 కోట్ల నిధులు మంజూరైనవి, 55.3 కోట్ల నిధుల కు ప్రతిపాదనలు పంపామ న్నారు. జియో లాజికల్ పార్క్ ఏర్పాటుకు, పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్కుల అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్న ట్లు తెలిపారు. అదే విధంగా జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు బిపిఎల్ క్రింద ఇంటి స్థలాలను కేటాయించి తీరుతామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, మనేం వెంకన్న, చెరుకూరి శేఖర్, బీవీ సత్యనారాయణ, ఆవుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

**ముస్లిం మైనార్టీలను వెలివేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**ముస్లీం కుటుంబాలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ముస్లిం వ్యతిరేఖ చట్టాలను తీసుకువస్తూ ముస్లిం మైనార్టీలను ముప్పుతిప్పలు పెడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సబ్ డివిజన్ పోలీస్ అధికారి రహమాన్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, నాయకులు వాసిరెడ్డి మురళి, అన్వర్ అలీ, అమీర్ ఖాద్రి, అయుబ్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, కరీం పాషా, జావేద్, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ



**ఈద్గా లో సామూహిక నమాజ్ నిర్వహించిన ముస్లిం సోదరులు**

**బక్రీద్ విశిష్టతను వివరించిన మత గురువులు**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ఈద్గా(పండుగ నమాజు జరిపే ప్రదేశం)లో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ (ఈద్-ఉల్-అధా)పండుగ సామూహిక నమాజును చేసారు. శనివారం ఉదయం ముస్లిం సోదరులంతా ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈద్గాలో మత గురువులు బక్రీదు పండుగ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. ఇబ్రహీం ప్రవక్త అల్లా పై ఉన్న విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి లేక లేక కలిగిన తన కుమారున్ని దైవమార్గంలో త్యాగం చెయ్యడానికి పూనుకుని అతనిని బలి ఇవ్వడానికి సిద్ధమయ్యాడని, ఇబ్రహీం ప్రవక్త విశ్వాసానికి మెచ్చిన అల్లా దైవదూతలను ఆజ్ఞాపించి ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేలును ఉంచి బలి పూర్తి చేసారని తెలిపారు. ఇబ్రహీం ప్రవక్త త్యాగానికి నిరతిగా బక్రీద్ పండగను జరుపుకుంటున్నామని తెలిపారు. నాటి నుండి ఎందరో ప్రవక్తలు దైవ మార్గంలో ఒంటె, ఆవు, మేక, పొట్టేలు జంతువులను కుర్బానీ చేశారని పేర్కొన్నారు. కుర్బానీ చేసిన జంతువు యొక్క మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని తన కుటుంబం కొరకు, రెండవ భాగాన్ని బంధుమిత్రుల కొరకు, మూడవ భాగాన్ని పేదలకు పంపిణీ చేయడం అనవాయితీగా జరుగుతుందని పేర్కొన్నారు. పండుగ విశిష్టత వివరించిన అనంతరం మత గురువు ముస్లిం సోదరులతో సామూహిక పండుగ నమాజును చేయించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈదుల్ అధ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఈద్గా వద్ద ఏర్పాట్లను జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో చేసారు. ఈద్-ఉల్-అధా పండుగ ప్రత్యేక నమాజును మతగురువులు అహ్తిషమ్, ఖలీలుల్ రెహమాన్ పర్యవేక్షణలో నిర్వహించారు.

# అంతర్గత సామర్థ్యానికి పదును పెట్టేందుకే సమ్మర్ క్యాంపులు

**ముగింపు వేడుకల్లో కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులతో కలిసి పాల్గొన్న జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ నాగా సీతారాములు**




**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) :** విద్యార్థులకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో గత 36 రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపు శుక్రవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లతో పాటుగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని మాట్లాడుతు ఈ సమ్మర్ క్యాంపులో నిస్వార్థంగా బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, ఖో-ఖో, వాలీ బాల్, క్రికెట్, కబడ్డీ, యోగా, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, ఈ క్యాంపులను ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ జీవి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ప్రస్తుతం 33 సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యతో పాటుగా క్రీడల్లోనూ విద్యార్థులకు ఆసక్తిని పెంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవలేదని వారిలో నైపుణ్యాన్ని వెలికితీస్తే పతకాల వేటలో దూసుకుపోతారన్నారు. ఈ సమ్మర్ క్యాంపు విజయవంతం అవడానికి కోచ్ లతో పాటు పిల్లల తల్లితండ్రుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డీ వై ఎస్ ఓ పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, చీఫ్ ప్యాట్రన్ సాబీర్ పాషా, కోశాదికారి కాశీ హుస్సేన్, కోచ్ లు, తల్లింద్రులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ పెన్సింగ్ ధ్వంసం చేసిన బాధితుడు...

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం తమదని...తనను మోసం చేశారని బాధితుడు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ ను ధ్వంసం చేసి... స్వాధీనం చేసుకునేం దుకు ప్రయత్నిం చాడు. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల నరసింహారావు గత 11 ఏళ్ల క్రితం గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ కు అవసరమైన స్థలం ను ఇచ్చిన సమయంలో ఉద్యోగం ఇస్తామని చెప్పి...తరువాత మోసం చేశారని బాధితుడు ఆరోపించారు.నాలుగేళ్లగా సబేస్టేషన్ లో వెట్టి చాకిరి చేయించుకుని వేతనాలు కూడ ఇవ్వలేదని...పైగా తొలిగించారని ఆరోపించారు.తనకు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగితే అపహస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు తన భూమి ని స్వాధీనం చేసుకునేందుకు శనివారం సబ్టేషన్ ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ద్విద్యుత్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాధితుడులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు నరసింహారావు మాట్లాడుతూ... వారం రోజులలో తనకు న్యాయం చేయకపోతే నా భూమి వరకు సబ్ స్టేషన్ లోకి వెళ్లి హద్దులు ఏర్పాటు చేసుకుంటానని హెచ్చరించారు.

# ఆపరేషన్ సింధుర్ విజయోత్సవసభ!

**- ప్రతి ఒక్కరు సింధూర్ విజయోత్సవమొక్కలు నాటాలి ,-బిజెపి రాష్ట్ర జిల్లా నేతల హెచ్చరిక**

**-గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకుంటే ఉద్యమిస్తాం**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు విఫలం అయ్యారని తక్షణమే మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని లేకుంటే ఉద్యమిస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, భాగం రంగారావు జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య హెచ్చరించారు. శనివారం కామేపల్లి లో జరిగిన బిజెపి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు జర్పుల రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమాజంలో ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని దాని సంరక్షించాలని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారని తెలిపారు. దాన్ని విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్రంలో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరకపోతున్నాయని గ్రామ పంచాయతీల్లో కనీసం వీధిలైట్లు పెట్టే పరిస్థితి లేకుండా పోయిందని, కొత్త రోడ్ల నిర్మాణం చేయడం లేదని, చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాలేదని వారు ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, నాగరాజు, కోటేశ్వరరావు, వెంకటేష్, రాజేష్, కొమినేని భద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బి.జే.పి సత్తా చాటాలి

**-బి.జే.పి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకట నారాయణ యాదవ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం రెండవ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధనియాకులవెంకటనారాయణయాదవ్ అధ్యక్షతన ఖమ్మం టూటౌన్ మండలకార్యవర్గసమావేశంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కార్పొరేషన్ 7 డివిజన్ కార్పొరేటర్ దొంగలసత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో, అభివృద్ధి చెందిన భారతదేశంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని, ఎన్ .డి. ఏ ప్రభుత్వంలో మనందరం పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు, టూ టౌన్ కమిటీ మొదటి కార్యవర్గ సమావేశంలో ఖమ్మం టూ టౌన్ లో ప్రజా సమస్యలపై ఏకపక్ష నిర్ణయంతో పరిష్కారం దిశగా, పార్టీ అభివృద్ధి దిశగా, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, టూ టౌన్ పదాధికారులు నిర్ణయించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, కన్నె కంటి కృష్ణ చారి, రుద్రగాని మాధవ్, అప్పారావు, ఈశ్వర ప్రగడ రామారావు, దాసరి మధు, జ్యోతుల యుగంధర్,శ్రీనివాసరెడ్డి, పువ్వాడ నాగేందర్,బుక్య వెంకట్, దాసరి వీరభద్రం, శ్రీలత, రజిని రెడ్డి, ఉపేంద్రమ్మ, తోడుపునూరి రవీందర్, మహేంద్ర సింగ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, టూ టౌన్ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనంకు తరలిరావాలి

**-9 న పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ రాక**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 9 ఖమ్మం లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కు అధిక సంఖ్యలో తరలిరావాలని గోపా జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బైరవునిపల్లి తదితర గ్రామాలలో శనివారం కరప్రతాల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఈ నెల 9 న రఘునాధపాలెం లో గౌడ కమ్యూనిటీ హాలు నిర్మాణం కు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్,మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు తిరుమల్ రావు,కాసాని నాగేశ్వరరావు,జెర్రిపోతుల సత్యనారాయణ,బోల్లగాని శ్రీనివాస్,పోలంపల్లి నాగేశ్వరరావు,అనంత సత్యనారాయణ బోయినపల్లి శ్రీనివాస్,రామ్ భాస్కర్ జెర్రిపోతుల నాగమురళీకృష్ణ,బండి పుష్పలత,మేకపోతుల సురేష్,గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్,కాసాని మహేష్ గౌడ్,హరితేజ, సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో పెవిలియన్ గ్రౌండ్ లో ముగియనున్న కార్బైడ్ రహిత మామిడి మేళ

**-ఉత్తమ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



గత 13 సంవత్సరాలుగా నగర ప్రజలకు ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందిస్తూ వారి మన్ననలను పొందుతున్న ఉత్తమ రైతు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ,మరో పది రోజుల్లో కార్బైడ్ రహిత మామిడి మేళ ముగియనుంది అని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు మామిడి కాయలకు పురుగు పండు ఈగ రాకుండా తగు చర్యలు అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు సరసమైన ధరలకు తీయని మామిడికాయలను అందిస్తున్నామని అన్నారు . గడిచిన 75 రోజులుగా పేవిలియన్ గ్రౌండ్ లో తమ స్టాలను ఉంచి విక్రయిస్తుందమని బంగినపల్లి రసాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు . ఇన్ని సంవత్సరాలుగా తమను ఆదరించి సహకరిస్తున్న జిల్లా అధికారులకు , వినియోగదారులకు , నగర ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంక న్నలు సూచించారు. మండలం కేంద్ర ంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శనివారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు, చేసి వెళ్లితే...ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు.అర్హత ఉన్న ప్రతీ . పేదోడికి ఇంటిని మంజూరు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుభాన్ దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్,జెర్రిపోతుల సత్యనారాయణ,లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజని,కుక్కల హనుమంతరావు కడియాల నరేష్,జాన్ రెడ్డి,అనంతు సత్యనారాయణ మల్లయ్య,నాగరాజు, కోటేశ్వరరావు, అయితనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం ముస్లీం సోదరులు హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకు ంటు ఈద్ అల్ అదా (బక్రీద్) వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని స్థానిక గ్రామంలో ఈద్గా వద్ద మత గురువులు మహమ్మద్ సద్దాం, షేక్.యాఖూబ్ ల పర్యవేక్షణలో నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు) చేశారు. ప్రార్థనలను పురస్కరించుకొని, మత గురువులు ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగ విశిష్టతను వివరించారు. మనిషిలోని నిస్వార్థం, త్యాగం, అనురాగం, దాన గుణాలను బక్రీద్ పెంపొందిస్తుందన్నారు. నిస్వార్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్.మస్తాన్ వలి (విశ్రాంత విద్యుత్ శాఖ )ఉద్యోగి, షేక్. మహమ్మద్.ఖాసీం మండల ప్రజా పరిషత్ ( కో.ఆప్షన్ సభ్యులు), షేక్. మౌలాలి మాజీ ( కో.ఆప్షన్ సభ్యు లు), షేక్.యాకూబ్ అలి, షేక్.అబ్దుల్ రహిమాన్, షేక్.కరీం, షేక్. ఇబ్రహీం ప్రముఖ పాత్రికేయులు, ఎస్.డి.ఆసీఫ్ పాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. పాలడుగు వాసి,సిపిఎం సీనియర్ నాయకులు,విశ్రాంత ఉపాధ్యాయులు వనమా.సత్యం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమమైనా... సహాయమైనా పొంగులేటి ముందంజ





**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
సంక్షేమమైనా... సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే... ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు.

రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్,వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మల్లీడి, కొండ్రు కుటుంబాల వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల కుమారుడు సాయి రాహుల్ వివాహం, నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కొండ్రు కోమలి కుమార్తె సాయి నవ్యశ్రీ తో శుక్రవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. వధూవరుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన నామ వారి సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య , సోదరి తులసమ్మ, అడ్వకేట్ పోట్ల మాధవరావు ల తో కలసి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, కోలేటి నవీన్,



మాలంపాటి మధు, నామ సాయిరాం, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, జీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమం

**-హాజరైన మద్దులపల్లీ ఎ ఎం సి చైర్మన్ బైరు హరినాథ్ బాబు**
**-మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని నవీన్.**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి గుడి చైర్మన్ తిప్పారెడ్డి వీరారెడ్డి గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ హాజరై,శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,తమ్మినేని.నవీన్,వెంకటనారాయణ,ఏనుగు.మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
వేంసూరు మండలం కందుకూరు మర్లపాడు మధ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో కోళ్ల వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మల్లెపూల సాత్విక్ (22) అక్కడికక్కడే మృతి చెందగా సూరటి జగదీష్ మరియు ఈసంపల్లి జస్వంత్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండంగా మార్గమధ్యలో సూరటి జగదీష మృతి చెందాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పోక్సో కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు: వైరా సిఐ సాగర్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్**
చింతకాని మండల పరిధిలోని గ్రామంలోని ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నిందుతుడు షేక్ ఇర్ఫాన్ పై చింతకాని పోలీస్ స్టేషన్ లో Cr.no.158/25,U/s. 329(4),74,75,64 r/w.62 BNS, Sec.12 & 8 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి,ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా సిఐ సాగర్ తెలిపారు.



# పంటను కాపాడే బికోట బేయర్ ఆధునిక పరిష్కారం

**ఖమ్మం మేజర్ న్యూస్ :**
దేశవ్యాప్తంగా వరి సాగు విస్తారంగా జరుగుతున్న ఈ తరుణంలో, పంటలను రక్షించటం ఒక సవాలుగా మారింది. ముఖ్యంగా కాండం తొలుచు పురుగుల భీతి వరి రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రముఖ జీవ శాస్త్ర సంస్థ బేయర్ ఒక వినూత్న పరిష్కారంతో ముందుకొచ్చింది. ‘బికోట’ అనే కొత్త పురుగుమందును జూన్ 6న విడుదల చేసింది. ఈ మందు ప్రత్యేకంగా పంటలకు వేగంగా పనిచేసేలా తయారు చేయబడింది. దీని వినియోగంతో పురుగుల ఉధృతి వెంటనే తగ్గుతుందని, దీర్ఘకాలిక రక్షణ కూడా లభిస్తుందని సంస్థ వర్గాలు తెలియజేశాయి. రైతులు ఒకసారి వాడినపుడు, పునర్వినియోగం అవసరం లేకుండా ఎక్కువ కాలం పాటు పంటను రక్షించవచ్చు. ఇది వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం సమగ్ర పద్ధతుల్లో భాగంగా పరిగణించబడుతుంది. పంజాబ్ నుండి తమిళనాడు వరకు వరి సాగు జరిగే ప్రతీ రాష్ట్రంలో బికోట అందుబాటులోకి వస్తుంది. ఇది రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో తోడ్పడుతుందని బేయర్ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది




# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు శనివారం ఉదయం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు తోటి వారి పట్ల కరుణ సహనం ప్రదర్శించాలని సందేశాన్ని మత గురువులు ఈద్గా వద్ద బోధించారు పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల ముస్లిం సోదరులు పాల్గొన్నారు




# రిసెప్షన్‌కు హాజరై మాజీ ఎమ్మెల్యే కందాళ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం బోడియ తండా గ్రామం భూక్య హుషేన్-ఉష కుమార్తె రాగవి - మోతిలాల్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యుల కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## త్యాగాల ప్రతీక బక్రీద్ పండగ - ఎమ్మెల్యే మట్టా

**- ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక ఈద్గా మసీద్ లో ఏర్పాటు చేసిన టువంటి ప్రార్ధన కార్య క్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనను నిర్వహిం చినారు అనంతరం ముస్లిం సోదరి, సోదరిమనులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తోడు, నీడగా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే గా మీ కష్ట, సుఖాల్లో ఉంటామని తెలియజేస్తూ సత్తుపల్లి నియోజ కవర్గం ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కర్రి రంగారావు 4వ వర్ధంతి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** మాజీ మార్కెట్ చైర్మన్, కర్రీ రంగరావు వర్ధంతి ని ఘన ంగా నిర్వహించారు. పెను బల్లి మండలం కొత్త కారా యగూడెం గ్రామానికి చెం దిన కర్రి రంగరావు నాలు గవ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కర్రి కమలాకర్ ఆధ్వర్యంలో కొత్త కారాయగూడెంలోని కర్రి రంగారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాలుగు పర్యాయాలు సర్పంచ్ గా గ్రామానికి సేవలందించి 40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కొత్త కారాయగూడెం గ్రామానికి కీర్తిశేషులు రంగారావు చేసిన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు జోహార్లు అర్పించారు.

## ఆగి ఉన్న బైక్ ని రివర్స్‌లో ఢీ కొట్టిన ట్రాక్టర్

**- బాలుడికి తీవ్ర గాయాలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ తండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడుకి తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం తనికెళ్ళ గ్రామానికి చెందిన లకవత్ చందు తన మేనమామ శివకుమార్ లు తిరువూరు లోని ఒక కార్యక్రమానికి వెళ్లి లంకసాగర్ లోని బంధువుల వద్దకు బైక్ పై వెళుతున్నారు. ఈ క్రమంలో సూరయ్య బంజర్ తండా వద్ద రోడ్డు ప్రక్కన చెట్టు కింద బైక్ ని ఆపారు. నిలిపిన వారి బైక్ ముందు ట్రాక్టర్ ట్రక్ తో ఆగి ఉంది. ట్రాక్టర్ వెనుక వున్న బైక్ ని గమనించని ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ని ట్రక్ తో రివర్స్ తీసుకున్న క్రమంలో ట్రాక్టర్ వెనుక బైక్ పై ఆగి ఉన్న ఇద్దరినీ ఢీ కొట్టడంతో లకావత్ చెందుకి తీవ్ర గాయాలు అయ్యాయి. మేనమామ శివకుమార్కు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు చందు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై వెంటనే జి. ఎం కార్యాలయం ప్రారంభించాలి

**- సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి.**

**- డైరెక్టర్ "పా" కు ఐఎన్టీయూసీ వినతి పత్రం.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసీ , జె.వి.ఆర్ - సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మరియు పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పదిహేను మిలియన్ టన్నుల ( 15 ) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి. ఎం కార్యాలయం ప్రారంభించాలి. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4500 మంది ఉద్యోగుల కుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్, సూపర్ బజార్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీ కి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహరీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి. పి.వి.ఎన్ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి. సత్తుపల్లి లో వై - జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై - జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ ( పి అండ్ పి ) హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దండి

**- ఎమ్ ఈ ఓ సత్తుపల్లి.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్** జయశంకర్ బడి బాటలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ టీ ఆర్ నగర్ లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంయుక్తంగా బడిబాట కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశా ఖాధికారి యన్ రాజేశ్వర రావు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ మరియు అనేక ఇతర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని తలిదండ్రులకు తెలి పారు. ఈ సౌకర్యాలు ఉపయోగించుకుని వారి పిల్లలను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీర్ల సరోజినీ గత నెల మే 31 తో రిటైర్ అయినప్పటికీ గ్రామ సభ, బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ అడ్మిషన్స్ పెంచుతూ ఉపాధ్యాయ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తు న్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణారావు,సత్యనారాయణరెడ్డి , పద్మావతి, హరిలాల్, ప్రాథమిక పాఠశాల నుండి సుధాకర రెడ్డి,శేషు, నరసింహా రావు, వెంకటేష్, లక్ష్మీ కాంతమ్మ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా ఎస్సైపై దాడిని ఖండించిన బీజేపీ నాయకులు

**- దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మద్యం మత్తులో కల్లూరు లో స్థానిక మహిళా ఎస్సై హరిత పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని, ఒక మహిళా ఎస్సైకి కూడా రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్సైపై జరిగిన దాడిని ఖండిస్తూ బీజేపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయగా, వాటిపై స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి కార్యకర్తలను బెదిరించటం తీవ్రంగా ఖండించాల్సిన అంశమని తెలిపారు. "కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు" అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ హెచ్చరించారు. సత్తుపల్లి బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా అధికార ప్రతినిధి పడగల మధుసూదన్ రావు, మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ,టౌన్ అధ్యక్షులు బానోతు విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేష్, మట్టా ప్రసాద్, నల్లమోతు నాని, పాలకొల్లు శ్రీనివాస్, మందా శివ, బట్టి శివసాయి,ఉబ్బ కిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు!

**-భక్తిశ్రద్ధలతో బక్రీద్**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** బక్రీదు పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన కామేపల్లి తో పాటు, మండల పరిధిలోని పండితాపురం. గోవింద్రాల బంజారా. పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలలో పండుగ ప్రత్యేక నమాజులు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు పండుగ విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ముస్లిం సోదరులు, చిన్నారులు పాల్గొన్నారు.

# మహిళా ఎస్ఐ పై దాడి చేయడం అమానుషం

## -ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 7 :** తల్లాడ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రాయలరాము అతని అనుచరులు కల్లూరు కు చెందిన చౌదరి హోటల్ యాజమానితో ఘర్షణకు దిగిన విషయం మీద ఘర్షణ చేయొద్దని వారిని వారించిన కల్లూరు మహిళా ఎస్ ఐ డి హరిత పైన ప్రజల సమక్షంలో చూస్తుండగా ఉద్దేశపూర్వ కంగా దాడి చేయడం బాధాకరమని ఇటువంటి సంఘవి ద్రోహ శక్తులను చట్ట పరంగా వేణు వెంటనే అట్టి వారిని కఠినంగా శిక్షించి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సర్కారును కోరారు కల్లూరు మహిళా ఎస్సై డి హరిత మీద రాత్రి జరిగిన దాడిని ఖండిస్తూ, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారుల పైనే దాడి చేయడం అంటే రౌడీయిజాన్ని ప్రదర్శిం చటమేనని అన్నారు ప్రజలకు రక్షణ కల్పించే అధికారులు గౌరవించాలే కానీ, వారిపైన దురుసుగా ప్రవర్తించి దాడి చేయడమంటే చట్టం పైన దాడి చేయడమేనని అన్నారు. అనంతరం రాయల రాము అతని అనుచరులు ప్రవర్తించిన తీరు రౌడీయిజాన్నీ గుర్తుచేస్తున్నాయనీ అన్నారు.



మహిళ లను గౌరవించాలనే ఈ సమాజంలో కనీసజ్ఞానం లేకుండా,మహిళ ఎస్సై పైన దాడి చేయడం అంటే మహిళలకు గౌరవం లేకుండా చేయడమేనని అన్నారు. రాయల రాము అతని అనుచరుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని వేణు వెంటనే అట్టి వారి పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని శ్రీనివాస్ అన్నారు.

## మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన

# ఏడుగురు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు: పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తి ంచిన ఏడు గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హెూటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హెూటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబరు 102/2025 U/s 329(4), 296(b), 79, 189 (2) r/w 190 BNS కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హెూటల్ వద్దకు వచ్చి సాక్ష్యా లుగా ఉన్న హెూటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరే కంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హెూటల్ నడవనివ్వనని హెూటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హెూటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు ఏరాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై గారు వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు ఏ రాము మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు Cr.no-103/2025 U1s 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 BNS. See 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా ఉదయ్ కుమార్ రెడ్డి గుర్తింపు పొందారు

### -ప్రభుత్వం ఇచ్చిన దానికి పూర్తిగా న్యాయం చేసి ప్రశంసలు పొందారు

### -ఐపీఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి పదవీ విరమణ సభలో

### -ఖమ్మం సీపీ సునీల్ దత్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఐపీఎస్ చేసి పదవీ విరమణ పొందిన దేవరపల్లి ఉదయ్కుమార్రెడ్డి పని చేసిన ప్రతీ చోట ఉత్తమ అధికారి గా గుర్తింపు పొందారని ఖమ్మం సీపీ సునీల్త్ అన్నారు. మెదక్ ఎస్పీ గా పదవి విరమణ పొందిన ఉదయకుమార్రెడ్డి కి తన సొంత గ్రామమైన ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు తొలి సారిగా శనివారం వచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం, పలికారు.కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కు సీపీ ముఖ్య అతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఉదయ్ కుమార్ రెడ్డి తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన దానికి పరిగా న్యాయం చేశారని అన్నారు. పని విషయంలో మంచి అధికారిగా ప్రశంసలు పొందారని అన్నారు. అనేక స్థాయిలో పోస్టింగ్ చేశారని అన్నారు. ఇన్ని రోజులు కుటుంబం కు దూరంగా ఉండాల్సి వచ్చిందని... ఇకనుంచి కుటుంబంతో పాటు గ్రామస్థులతో కలిసి ఉండొచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన వారికి సమాజంపై అవగాహన ఉంటుందని అన్నారు. ఉద్యోగ అనంతరం సేవ చేయుటకు సరైన అవకాశం వచ్చిందని అన్నారు. ఓ చిన్న గ్రామంలో ఇంతమంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారంటే... ఈ గ్రామం చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అర్థం అయిందని అన్నారు. ఈ కార్యక్రమం కు తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయ్ కుమార్ రెడ్డి తో పాటు గ్రామంలో పదవి విరమణ పొందిన 36 మందికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన శ్యాంప్రసాద్,శివసామి రెడ్డి, లక్ష్మయ్య,ఎల్ వెంకటరామిరెడ్డి గ్రామ పెద్దలు లంకెల మస్తాన్ రెడ్డి, మల్లె పోయిన లక్ష్మీనారాయణ,మల్లె పోయిన నాగేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు,భైరవ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




